# ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో...

## శ్రీ సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధం



ఇల్లందు ఎన్ 45 న్యూస్,పట్టణంలోని స్థానిక 18 వ వార్డు ఎల్లన గ్రౌండ్ సమీపంలో గల ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు శనివారం అన్ని ఏర్పాట్లను కమిటీ సభ్యులు సర్వసిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలు నుండి ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని



స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం కలదని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కందె రమేష్, యెలుగూరి మధుబాబు,వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, సత్య ఒదర్, నాగరాజు, గంధే సురేష్, సైఫా రాజశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, చంద భద్రం, గౌరిశెట్టి పురుషోత్తం, కొప్పురావూరి భాస్కర్ రావు, మేడ రాకేష్, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ముక్తార్ పాషా స్మారక స్థూప ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి.



బయ్యారం,ఎన్ 45 న్యూస్, ఏప్రిల్ 15న కొత్తపేటలో జరుగుఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం బయ్యారం మండల పరిధిలోని సాంబశివ, మాధురి టైల్స్ ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించి,జనరల్ బాడీలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రంమాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ధ వేతనాలు,పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగు దశాబ్దాల క్రితం యూనియన్ ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని అన్నారు.కార్మిక పక్షపాతిక నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు.కామ్రేడ్ పాషన్న ది.24.9.2020న అమరత్వం పొందారని అన్నారు.కామ్రేడ్ ఎస్.కె ముక్తార్ పాషా స్మారకార్థం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన స్మారక స్థూపాన్ని ఏప్రిల్ 15న ఆవిష్కరించడం జరుగుతున్నందున టైల్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే. సారంగపాణి జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి. రాసోద్దిన్,ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్,సహాయ కార్యదర్శి మాందంశెట్టి నాగేశ్వరరావు,నాయకులు భూక్యా రాము,టైల్స్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మణుగూరు ఎన్ 45 న్యూస్: ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల కోసమే పనిచేశారు వారి సేవలు మరువలేని వి అన్నారు కార్మిక శాఖ మంత్రిగా ఎన్నోశాఖ మంత్రులుగా శాఖలు పని చేశారు పేద ప్రజల కోసమే ఆయన పని చేశారు అన్నారు ఈ కార్యక్రమంలో ణుగూరు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కొమ్ము హుస్సేన్ మాదిగ ఉసికెల కొండయ్య మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేశారు నివాళులు అర్పించారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయిళ్ళల వెంకటేశ్వర్లు మాదిగ అ(్రా కనకన్న మాదిగ చెక్క రమేష్ మాదిగ పొడుతూర్ కళ్యాణి మాదిగ మోదుగు తిరుపతి మాదిగ జిల్లా నాయకులు చిట్యాల రజిత మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు"""



మణుగూరు ఎన్ 45 న్యూస్, స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు శనివారం మణుగూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు ., కమిషనర్ టి ప్రసాదరావు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది. పాల్గొన్నారు

# జగ్జీవన్ సేవలు మరువరానివి



ఇల్లందు ఎన్ 45 న్యూస్, భారతీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను శనివారం ఇల్లందు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, దళిత బాంధవుడు, సమతవాది, సంఘసంస్కర్త, కులహిత సమాజం కోసం పాటుపడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరి నర్సయ్య, రవి నాయక్, మామిడి జయప్రకాష్ ,కల్వల సుధాకర్, మారి మురళి తదితరులు న్యాయవాదులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## నేడు ఇల్లందులపాడు లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం –అన్నదానం



ఇల్లందు ఎన్ 45 న్యూస్: గత 42 సంవత్సరాల నుంచి శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం తో పాటు మహా అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది అదేవిధంగా ఈ సంవత్సరం కూడా శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు నందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం తో పాటు మహా అన్నదానం నిర్వహించనున్నట్లు దసరా ఉత్సవ కమిటీ తెలిపారు 6వ తేదీ రాత్రి రాత్రి 8:00 నుండి అన్నదాన కార్యక్రమం శ్రీ రామ భజన మందిరము, పాత ఇల్లందు నందు నిర్వహించడం జరుగుతుంది.

ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఉత్సవ కమిటీ విజ్ఞప్తి చేశారు